www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 11, అక్టోబర్ 2024 పేజీలు: 04



# సుస్థిర, సమగ్రాభివృద్ధే పరమావధిగా పాలన

**• ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

**ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల సుస్థిర,** సమగ్ర అభివృద్దే పరమావధిగా పాలన చేస్తున్నామని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలంలో ఇండియాతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిలు పలు కార్యక్రమాల్లో కలిసి పాల్గొన్నారు.ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతన ప్రాథమిక వ్యవసాయ, సహకార పరపతి సంఘం కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. వెంకటాంపల్లిలో సాగర కమ్యూనిటీ భవనం, ఆగరం గ్రామ ప్రాథమిక పాఠశాల నూతనంగా నిర్మించిన అదనపు గదులను ప్రారంభించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం రాయితి సిలిండర్ల ధ్రువపత్రాలను పంపిణీ చేసారు.దేశం గొప్ప పారిశ్రామిక,సామాజిక వేత్త రతన్ టాటాను కోల్పోవడం బాధకరమన్నారు. ఆయన మృతి పట్ల నిమిషం మౌనం మిగతా 2లో..





# క్రీడాకారుల నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం

**పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి**

కొడకండ్ల, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-అక్టోబర్ 10:

**మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని** క్రీడాకారుల నైపుణ్యాన్ని ఎదుగుదలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి అన్నారు గురువారం కొడకండ్ల మండలం కడగుట్ట తండ గ్రామపంచాయతీ పరిధిలోని బోడ తండాలో రెండు జిల్లాల స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవంలో ఆమె పాల్గొని ప్రసంగించారు ఒకప్పుడు మండల కేంద్రాలు జిల్లాస్థాయి కేంద్రాలకే పరిమితమైన క్రీడోత్సవాల నిర్వహణ నేడు మారుమూల మిగతా 2లో..

# ఆయుధాలకు ఆయుధ పూజ

- ఆయుధాలతో పాటు వాహన పూజలో పాల్గొన్న ఎస్పీ దంపతులు
- జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ రావుల గిరిధర్

➤ వివరాలు 02లో..









## క్రీడాకారుల నైపుణ్యాభివృద్ధికి
# ప్రభుత్వ ప్రోత్సహం..

(మొదటిపేజీ తరువాయి..)

ప్రాంతాలు ఆవాస ప్రాంతాలు గిరిజన తండాలలో ఉన్న క్రీడాకారుల ప్రోత్సాహంతో జిల్లా స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించడం సంతోషకరమన్నారు వారి నైపుణ్యాన్ని ప్రభుత్వపరంగా గుర్తించేందుకు తగిన కృషి చేస్తానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో విజేతలకు తన సొంత నిధులతో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు షీల్డ్‌లను అందజేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేష్ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి మురళి శెట్టి అంజయ్య మండల యువత అధ్యక్షులు యాకేష్ యాదవ్ పార్టీ జిల్లా కార్యదర్శి ధర్మవరపు బిక్షపతి పాలకుర్తి దేవస్థానం ధర్మకర్త ఐతరాజు రాజు ఎన్ఎస్ యుఐ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు హర గోపాల్ గౌడ్ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సుస్థిర, సమగ్రాభివృద్దే పరమావధిగా పాలన



(మొదటిపేజీ తరువాయి..)

పాటించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో సుమారు నాలుగు లక్షల జనాభా,దాదాపు మూడు లక్షల మంది ఓటర్లు ఉన్నారన్నారు. పెరుగు తున్న జనాభాకానుగూణగంగా రైతుల సౌకార్యార్థం ఖిల్లా ఘనపురం,పెద్ద మందడి మండలలాలకు మరో వ్యవసాయం మార్కెట్ యార్డు ఏర్పాటు కు సీఎం రేవంత్ రెడ్డి సుముఖత చూ పారని తెలిపారు. వనపర్తి నియోజ కవర్గంలో వానాకాలం సంబంధించి సుమారు 2లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతులు పండించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ని నిరవేరుస్తు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వనున్నామన్నారు. మహి ళలను కోటీశ్వరులుగా చేయాలనీ, మహిళా సంఘాలను బలోపేతం చేసే దిశగా ఆదర్శ్ పాఠశాల పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన లో మహిళలను భాగస్వాములను చేసామని,ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ భాద్యత మహిళ సంఘాలకు అప్పగించామన్నారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసిందేమిలే దని, కేవలం అభివృద్ధి మాటున అవినీతికి కబ్జాలకి పాల్పడ్డారని ఆరోపించారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## పెద్దమందడిలో జిల్లెల ఆదిత్య రెడ్డి జన్మదిన వేడుకలు

- ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

**పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:**

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తనయుడు, ఏఐసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు పెంటన్న యాదవ్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసి తమ నేతపై అభిమానాన్ని చాటుకున్నారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, మోజర్ల మాజీ సర్పంచ్ గట్టు మన్యం, సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి, దొడగుంటపల్లికి చెందిన రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ ఆదిత్య రెడ్డికి ఘన సన్మానం

**పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:**

ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి తనయుడు, ఏఐసీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య రెడ్డికి పెద్దమందడి మండల నాయకులు ఘన సన్మానం చేశారు. గురువారం ఆదిత్య రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి మండల నాయకులు తరలివెల్లి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, మోజర్ల మాజీ సర్పంచ్ గట్టు మన్యం, సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి, రామ్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆయుధాలకు ఆయుధ పూజ

**నపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

విజయదశమి పండగను పురస్కరించుకొని గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ దంపతులు ఆయుధ పూజలు చేశారు. దుర్గాదేవి అనుగ్రహంతో నిరంతరం ప్రజాసేవలో విధులు నిర్వహించే పోలీసు కుటుంబాలు, జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో పోలీసులు, ఆయుధాలకు, వాహనాలకు, ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలని ప్రముఖ అర్చకుడు రమేష్ శర్మ సిద్ధాంతి తన మంత్రోచ్చారణలతో పూజలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో నేరాలను నియంత్రించడంలో పోలీసు శాఖ సఫలీకృతం కావాలని దుర్గామాత కరుణ కటాక్షాలు జిల్లా ప్రజలకు, పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో సాయుధ దళ అదనపు ఎస్పి వీరారెడ్డి డిఎస్పి వెంకటేశ్వరరావు ఆర్ ఐ లు శ్రీనివాస్ అప్పలనాయుడు వనపర్తి సీఐ నాగభూషణరావు పట్టణ ఎస్ఐలు జయన్న రామరాజు స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు నరేష్ శివకుమార్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సురేందర్ మద్దూం భారీ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ దేవి పోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు

### ముఖ్య అతిథులుగా హాజరైన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్

న్యూ బోయినపల్లి సంజీవయ్య నగర్ వికర్ సెక్షన్ లోని శ్రీ దేవి పోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని, అశోక్ కుమార్ తెలిపారు. మహోత్సవంలో భాగంగా అమ్మవారు భక్తులకు వివిధ రూపాలలో దర్శనమిచ్చారు. అమ్మవారికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు



చేశారు. ఈ సందర్భంగా స్థానికులు గౌరీశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నోట్ బుక్స్ ను జంపన ప్రతాప్ ఆలయంలో చిన్నారులకు అందజేశారు. సరస్వతి దేవి కటాక్షంతో బుద్ధిగా చదువుకోవాలని చిన్నారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎం అశోక్ కుమార్, అరుణ్ యాదవ్, యాదవ రావు, సాయిబాబా యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా న్యూ బోయిన్ పల్లి పీఎస్ సమీపంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపంలో కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ ఛైర్మెన్ జంపన ప్రతాప్, అర్. ప్రభుకుమార్ గౌడ, స్టాన్లీ, సత్యనారాయణ, మునిరాజ్,, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.




## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను వేగవంతం చేయాలి

### శాంతి కుమార్ మున్సిపల్ కమిషనర్ తొర్రూర్

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 10

ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికి మున్సిపాలిటీలో పదివేల ముడు వందల మంది ఎల్ ఆర్ ఎస్ కు అప్లై చేసుకున్నారని తెలిపారు. ఇప్పటికి 3,137 అప్లికేషన్స్ ప్రాసెస్ లో ఉన్నాయని మిగతా ఎల్ ఆర్ ఎస్ కు అప్లై చేసుకున్న వాళ్లంతా మీరు అప్లై చేసిన డాక్యుమెంట్స్ తో సహా టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ సెల్ నెంబర్ 70327 96623. టిపిఎస్ అసిస్టెంట్ వెంకన్న సెల్ నెంబర్ 9985795906 ఆఫీస్ పనివేళలో సంప్రదించి మీ యొక్క ఎల్ఆర్ఎస్ ను అప్రూవ్ చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ లేఔట్లను ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం తాజాగా నియమ నిబంధనలు జారీ చేసిందని ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారని అయితే 2020 ఆగస్టు 26వ తేదీ కంటే ముందు రిజిస్టర్ చేసుకున్న లేఔట్లకు మాత్రమే ఎల్ ఆర్ ఎస్ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ లక్ష్మి శేఖర్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) అక్టోబర్ : 10



సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని నాగ్సాన్ పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ లక్ష్మి శేఖర్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు, చిన్నలు పెద్దలు యువతులు రకరకాల పాటలు బతుకమ్మ పాటలు, డీజే పాటలతో కోలాటాలు,పుంగిరి ఊతలు, చెమ్మ చెక్క, చారడేసి మొగ్గ, ముత్యాల చెమ్మచెక్క ముగ్గులేయంగా, రత్నాల చెమ్మచెక్క, అట్లు బోయంగా, అనుకుంటూ చిందులు వేస్తూ ఆనందాలతో ఆడి అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు భారీగా పాల్గొన్నారు

## శ్రీదేవి చిన్న పోచమ్మ దేవాలయంలో

# మహా గాయత్రి యజ్ఞం



### అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### బోయిన్ పల్లి సోషల్ వర్కర్ రామారావు

ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ సికింద్రాబాద్ అక్టోబర్ 10:



కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్ పల్లిలోని శ్రీదేవి చిన్న పోచమ్మ దేవాలయం వద్ద గాయత్రి చైతన్య కేంద్రం వారి చేత హవానా కుడిల మహా గాయత్రీ యజ్ఞం అన్న ప్రసాద కార్యక్రమని నిర్వహించడం జరిగిందని, సోషల్ వర్కర్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మవారి కరుణ కటక్షాలు ప్రజలందరిపై ఉండాలని యజ్ఞం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, నంద, శ్యామ్ రావు, బంగారు రాజు, యాదయ్య, దినేష్, చోటు, బబ్లు, సాయిరాజ్, నరేందర్, హనుమంతరావు, సాయి సువర్ణ, భారతి, స్వరూప, కవితా, భవాని, సత్తమ్మ, మనమ్మ, సువర్ణమ్మ, మహిళాలు, భక్తులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.



## పువ్వులను పూజిస్తూ- ప్రకృతిని ఆదరించే గొప్ప పండుగ మన బతుకమ్మ : బలరాం యాదవ్

నేటి ఫోకస్ న్యూస్/ శేరిలింగంపల్లి

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం తెలం గాణ పూల తో దేవుళ్ళ ను పూజించే సంస్కృతిలో పూలనే పూజించే తెలంగా ణ సంస్కృతి, సంప్రదాయా లను తెలిపే ఘనమైన పండుగ సద్దుల బతుకమ్మ ను కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ లో బల రాం యాదవ్ ఆద్వర్యంలో కన్నుల పండుగ గా హను మాన్ గుడి వెనకాల సద్దుల బతుకమ్మ సంబ రాలు సాయంత్రం 6 గంటల కు ఘనంగా ప్రారం భమ య్యాయి. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వం తం చేసిన ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాం క్షలు తెలిపారు శ్రీ రాంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ ఏ బ్లాక్ మాజీ అధ్యక్షులు బలరాం యాదవ్

# యువ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు

### పవన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ గణేష్, జంపన్న ప్రతాప్, పలువురు నేతలు

ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ సికింద్రాబాద్ అక్టోబర్ 10:

జంపన్న ప్రతాప్ శిష్యుడు, జెపి యువసేన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పి. పవన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జంపన్న ప్రతాప్, పలువురు నేతలు పవన్ కుమార్ ను శాలువలతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పలువురు నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్, అరుణ్ యాదవ్, బిఆర్ఎస్ యువ నాయకులు టింక్ గౌడ్, పేరుక మహేందర్, బోయిన్ పల్లి సోషల్ వర్కర్ రామారావు, జెపి యువసేన సభ్యులు వరప్రసాద్, శశి, నరేష్, తదితరులు పవన్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
తీవ్ర గాయాలతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితు లను ఎమ్మెల్యే మేఘారెడ్డి గురువారం పరామర్శించారు. ఖిల్లా గణపురం మండలంలోని మానాజీపేట మాజీ సర్పంచ్ సతీష్ భూవివాదంలో గొడవలు జరిగి తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అలాగే పర్వతాపురం గ్రామానికి చెందిన తిరుపతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండడంతో వారిద్దరిని ఎమ్మెల్యే వేర్వేరుగా పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట సోలిపూర్ రవీందర్ రెడ్డి ఉన్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకున్న ఉప్పరగూడెం గ్రామ ప్రజలు

**పెద్ద వంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు అక్టోబర్ 10**
ఉప్పరగూడ గ్రామం పకృతినే పూజించే పండుగ ఆడబిడ్డ లంతా అనందోత్సవాలతో. జరుపుకునే పండుగే బతుకమ్మ. గడిచిన ఏనమీది రోజులుగా.తీరొక్క పులతో ఏంతో సంబరంగాజరుపుకున్న బతుకమ్మ వేడుకలలో భాగంగా. నేడు చివరి రోజు. సద్దుల బతుకమ్మను.పూలను పూజించి పకృతిని.ఆరాధించే.సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఇంటిల్లి పాధి. ఏకామై. రంగు రంగుల పూలను పేర్చి. ఊరు వాడ ఒక్క చోట చేరి.మన. ఆడబిడ్డలు ఆనందంగా.జరుపుకునే. బతుకమ్మ పండుగ సందర్భంగా.ఆడబిడ్డలు అందరు ఏంతో ఘనంగా. జరుపుకోవాలని. ఆకాంక్షతు అడబి డ్డలందరికి సద్దుల బతుకమ్మ. శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామ ప్రజలు



# న్యూ బోయిన్ పల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



# దసరా బొమ్మల కొలువు తీరిన వేళ

**తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 10**



మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని భీరప్పనగర్ కు చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరా%శీ%కుశ%శీ% రఘు నారాయణ ఇంటిలో అందంగా దసరా బొమ్మల కొలువును అమర్చారు. సరదాతో పాటుగా ఆనందం, ఉత్సాహాలను నింపే దసరా బొమ్మల కొలువు పండుగను దుర్గాదేవి రాక్షస విజయానికి గుర్తుగా అమరుస్తారు. వారి వారి ఆర్థిక స్తోమత, కళాదృష్టి, సౌకర్యాలు బట్టి ఈ బొమ్మల కొలువు మారుతుంటుంది.

# సద్దుల బతుకమ్మలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి మమతారెడ్డి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 10:**
న్యూ బోయిన్ పల్లి లోని సౌజన్య కాలనీ, పద్మావతి కాలనీ, మలాని కాలనీలలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ కార్య క్రమంలో మల్కాజ్ గిరి



శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమతారెడ్డి స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పాటలతో మహిళలు, చిన్నారులు అందరు కలిసి సద్దుల బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అరుంధతి, విజయలక్ష్మి, నిర్మల, సుచిత, మధుమతి రాధ జ్యోతి అనిత గీత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకనకదుర్గ కాళీమాత ఆలయంలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి**



విజయదశమి సంధర్భంగా మియాపూర్ బస్ బాడి వద్ద శ్రీకనక దుర్గ కాళీ మాత ఆలయం లో ప్రతీ సంవత్సరం కన్నుల పండుగగా నిర్వహించే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజున భవానీ మాలధారణ వేసిన భక్త జన శరణుఘోష తో ప్రతిధ్వనించింది శ్రీ కనక దుర్గా కాళీమాత ఆలయ చైర్మన్, కాళీమాత పూజారి సందీప్ మహారాజ్ ఆద్వర్యంలో అమ్మవారికి గాజులతో అలంకరణ చేసి హెూమం, సాయంత్రం కుంకుమార్చన లతో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. భక్తులు అమ్మవార్ల సేవలలో పాల్గొనాలనే భక్తి పారవశ్యంతో వేలాదిగా భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చారు. అమ్మవారి ఆలయాల నిర్వహణ కమిటీ వారు మాట్లాడుతూ భక్తుల, ఆలయకమిటీ సభ్యుల సౌజన్యంతో ముందు ముందు ఆలయములను అభివృద్ధి చేస్తామని ధార్మిక కార్యక్రమాలలో పాల్గొని అమ్మల ఆశీర్వాదములు తీసుకొని పునీతులు అవ్వాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# దసరా సందడి





**ఫోకస్ న్యూస్( సదాశివపేట టౌన్) అక్టోబర్ :10**
శనివారం నాడు దసరా పండుగ కావడంతో పట్టణ అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ సదాశివపేటలోని షాపింగ్ మాల్స్ జువెలర్స్ బ్యాంగిల్స్ స్టోర్స్ వివిధ షాపులలో కొనుగోలుదారులతో దుకాణాలన్నీ కిక్కిరిసి పోతున్నాయి. పేటలోని శాస్త్రి రోడ్డు, తిలక్ రోడ్, సుభాష్ రోడ్డు, బస్టాండ్ సమీపంలోని దుకాణాలన్నీ కొనుగోలుదారులతో దసరా సందడి ఏర్పడింది.